

పారిశుధ్య పనులపై పర్యవేక్షణ

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్ : ఎ.సి సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ పరిసరాలలో రోడ్డు ఆక్రమణలను, రోడ్డు మార్జిన్ దుకాణాలను తొలగించి, తిరిగి ఏర్పాటు చేయకుండా పర్యవేక్షించాలని కమిషనర్ వై.ఓ నందన్ శానిటేషన్ విభాగం అధికారులను ఆదేశించారు.పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక ఏసి సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ పరిసర ప్రాంగణాలను కమిషనర్ పరిశీలించారు. మార్కెట్ ప్రాంగణంలో పేరుకుపోయిన కూరగాయల వ్యర్థాలు, అపరిశుభ్రంగా ఉన్న మార్కెట్ పరిసర ప్రాంతాలు, జనావాసాల మధ్య, రోడ్లపై సంచరిస్తున్న పశువులను గుర్తించిన కమిషనర్ ముగ్గురు శానిటేషన్ సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎమ్.హెచ్.ఓ ను ఆదేశించారు. ఆర్‌డిఒ అనూష, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, అర్బన్ ఎమ్మార్వో షఫీ మాలిక్, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, సిటీ ప్లానర్ హిమబిందు ఉన్నారు.

అదాని 'స్మార్ట్'గా పెట్టేస్తున్నారు..!

-ఏడు నెలల్లో 75 వేల మీటర్లు అమరిక
-అనుమతి లేకుండానే ఆగడాలు
-ప్రజా పోరాటంతో తగ్గిన దూకుడు

అదాని ప్రజల నెత్తిన కుంపటిగా కూర్చొంటున్నారు.. అవసరం ఉన్నా లేకున్నా ప్రభుత్వాల ప్రోత్సాహంతో ప్రజా సంపదను అడ్డంగా దోచుకుంటున్నారు... ఇప్పుడు ఇంటికి స్మార్ట్ మీటర్ల బిగింపు పేరుతో సాధారణ, మధ్యతరగతి ప్రజల సొమ్మును అప్పనంగా లాగేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వాలు అదానికి ఊడిగం చేస్తున్నాయి.. టిడిపి, వైసిపి ఏదైనా ఆదాని అడుగులకు మడుగులొత్తుతున్నారు..గతేడాది మార్చిలో ఇంటింటికి స్మార్ట్ మీటర్లు బిగించే ప్రక్రియ మొదలు పెట్టారు. జిల్లాలో మొత్తం 12,49, 141 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో గృహ వినియోగదారులు 9.11 లక్షలు, బిజినెస్ 1.08 లక్షలు ఉన్నాయి. ఇందులో 200 యూనిట్‌కు ఎక్కువ వినియోగదారులకు మీటర్లు అమర్చుతున్నారు. ప్రభుత్వానికి ఏమీ సంబందం లేకుండానే అదాని కంపెనీ ప్రతినిధులు దూకుడుగా వ్యవహరిస్తున్నారు... ఇప్పటి వరకు 75 వేల కనెక్షన్లు అమర్చినట్లు తెలిసింది. ప్రజలు 'స్మార్ట్ మీటర్లు మా కొద్దు" అంటూ ఉద్యమం చేయడంతో దూకుడు తగ్గించారు..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రభుత్వాలు అదాని కంపెనీలకు అనుబంధ సంఘాలుగా పనిచేస్తున్నాయి. గత వైసిపి ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లు అమర్చాలని నిర్ణయం తీసుకున్నారు. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న టిడిపి నాయకత్వం దీనిని తీవ్రంగా వ్యతిరేకించింది. స్మార్ట్ మీటర్లు పెడితే పగల కొట్టండి అంటూ చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌తోపాటు, టిడిపి నాయకత్వం పిలుపు నిచ్చింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఆ మాట మరిచిపోయి అదాని కంపెనీకి దాసోహం అంటుంది. అప్పుడు , ఇప్పుడు సిపిఎంతో వామపక్షాలు, ప్రజా సంఘాలు ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే విద్యుత్ ఛార్జీల పేరుతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వ విధానాల కారణంగా రూ.3600 కోట్లు భారాలు మోపారు. సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రతి నెలా గృహ వినియోగదారులు అదనపు బిల్లులు చెల్లిస్తున్నారు. తాజాగా ప్రభుత్వం మరో 12,500 కోట్లు భారాలు మోపడానికి సిద్ధమైంది. యూనిట్ ఛార్జీలు భారీగా పెరిగాయి. దీంతోనే కష్టాలుపడుతోన్న వినియోగదారులకు ఇప్పుడు అదాని స్మార్ట్ మీటర్ అవసరం ఎందుకొచ్చిందో తెలియడం లేదు. ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా మీటర్ పెడుతున్నామని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. తర్వాత మీటర్‌కు అవసరమైన నిధులు దశల వారీగా వసూళ్లు చేయనున్నారు. ఈ విషయం ఎక్కడా చెప్పకుండా బాగున్న మీటర్లు పీకిపారేస్తున్నారు. కొత్తగా మీటర్ బిగించుకునే సమయంలో ఒక్కో వినియోగదారుని నుంచి రూ. 2 వేలు, రూ.4 వేలు, ఆరు వేల ఇలా వసూళ్లు చేశారు. ఆ మీటర్లు అదాని పట్టుకుపోతున్నారు.



75 వేల మీటర్లు అమర్చారు..!

ప్రజలను నమ్మించి అదాని కంపెనీ ఇప్పటి వరకు జిల్లాలో 75 వేల స్మార్ట్ మీటర్లు అమర్చినట్లు సమాచారం. గతేడాది మార్చిలో ఈ ప్రక్రియ ప్రారంభించారు. జిల్లా వ్యాపితంగా 12,40,141 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో గృహ వినియోగదారులు 9,11,425 , బిజినెస్ 1.08,849, పరిశ్రమలు 6,816, వ్యవసాయం 1,59,885, ఆక్వా 29,780, హెచ్‌టి 682, జనరల్ పర్పస్ 22,704 కనెక్షన్లు ఉన్నాయి. ఈ మొత్తంలో 200 యూనిట్స్ కన్నా ఎక్కువ విద్యుత్ వినియోగించే వారికి మీటర్లు మిగిస్తున్నారు. ఇక్కడ విద్యుత్ అధికారులకు ఎలాంటి సంబందమూ లేకుండా అదాని కంపెనీ ప్రతినిధులు ఇళ్లకు వచ్చి ఎవరూ లేకపోయినా అనుమతులు లేకుండా మీటర్ బిగించేస్తున్నారు. ఇదేదో విద్యుత్ వినియోగదారులను ఉద్ధరించే కార్యక్రమంగా ప్రచారం ,చేసుకుంటున్నారు. గతంలో మీటర్ కనెక్షన్ తీసుకునే సమయంలో హార్స్‌పవర్ పేరుతో భారీగా వసూళ్లు చేశారు. ఇప్పుడు ఆ మీటర్లు తీసుకొని వెళుతున్నారు. కొత్తగా అదాని ఏర్పాటు చేయనున్న స్మార్ట్ మీటర్లు తరువాత బిల్లులో అదనపు ఛార్జీల పేరుతో వసూళ్లు చేస్తారని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వానికి ఏలాంటి సంబందమూ లేకుండా అదాని కంపెనీ వర్కర్లు ఈ పనిచేస్తున్నారు. విద్యుత్ ఏమీ మాట్లాడే పరిస్థితులు కనిపించడం లేదు. జిల్లా వ్యాపితంగా సుమారు 4 లక్షల మీటర్లు అమర్చడం టార్గెట్ పెట్టుకున్నట్లు తెలిసింది.

ప్రజా ఉద్యమంతో తగ్గిన దూకుడు...!

అదాని కంపెనీ ప్రతినిధులు గృహ వినియోగదారుల అనుమతి లేకుండా అడ్డగోలుగా స్మార్ట్ మీటర్లు పెట్టేశారు. విద్యుత్ అధికారులమని చెప్పడంతో చేసేది లేక వినియోగదారులు మౌనంగా ఉండిపోయారు. గత నెల వరకు సుమారు 74 వేల మీటర్లు పెట్టారు. ఇటీవల కేవలం వెయ్యి మాత్రమే అమర్చినట్లు తెలిసింది. " స్మార్ట్ మీటర్లు మా కొద్దు" అంటూ సిపిఎం, సిపిఐతోపాటు వామపక్షాలు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ప్రజలను చైతన్యం చేస్తున్నాయి. దీంతో ప్రజలు మీటర్లు మా కొద్దు అంటూ తిరగబడడంతో అదాని కంపెనీ ప్రతినిదులు దూకుడు తగ్గించినట్లు తెలిసింది. ఇప్పటికే మిగించిన చోట్ల బిల్లులు అధికంగా వచ్చినట్లు సమాచారం. సిపిఎం నాయకులు ఇంటింటికి వెళ్లి స్మార్ట్ మీటర్ల ప్రమాదాన్ని వినియోగదారులకు వివరిస్తున్నారు. దీంతో మీటర్ల బిగించే ప్రక్రియ తగ్గింది. ఎవరూ ఇళ్లలో లేనిచోట్ల బిగించి వెళుతున్నట్లు తెలుస్తోంది. వైసిపి, టిడిపి దొందూ దొందే అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రయోజనం కన్నా అదానియే మిన్న అన్నట్లు విమర్శిస్తున్నారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి

సబ్‌స్టేషన్ల వద్ద సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, విద్యుత్ సర్ ఛార్జీల పేరుతో ప్రజలపై వేస్తున్న భారాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం 30 31 డివిజన్ శాఖల ఆధ్వర్యంలో కొత్తూరు సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు సర్ చార్జీలు, ట్రూ అప్ చార్జీలు రద్దు చేస్తామని, వాటిని రద్దు చేయకపోగా ప్రస్తుతం స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై భారాలు మోపే దానికి కూటమి ప్రభుత్వం సిద్దం కావడం దారుణమన్నారు. ఇప్పటికే రకరకాల పేర్లతో వినియోగదారులపై విద్యుత్తు ఛార్జీల మోతమోగిస్తుంటే ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే విద్యుత్తు ఛార్జీలు పెంచబోమని, స్మార్టు మీటర్లు బిగించేందుకు వస్తే వాటిని పగలగొట్టాలంటూ మాట్లాడిన నాయకులు నేడు అధికారంలోకి వచ్చిన అనంతరం స్మార్ట్ మీటర్స్ బిగించేందుకు వడివడిగా అడుగులు వేయడం హేయమన్నారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ వైఖరి వల్ల ప్రజలపై అధికమైన భారాలు పడుతాయన్నారు.. విద్యుత్ దోపిడీలో బిజెపి, టిడిపి, జనసేన, వైసిపి అనుసరిస్తున్న వైఖరి అంతా ఒకటే అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించుకోవాలని, స్మార్ట్ మీటర్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కే. పెంచల నరసయ్య , కట్టా సతీష్ ,30. 31 డివిజన్ శాఖ కార్యదర్శి లో కండే కోటేశ్వరరావు, బి .నాగేశ్వర్ రెడ్డి, ఎస్కే ఖలీల్ ,ఎస్కే .హమీద్, ముత్యాలు ,దశయ్య ,ఎస్ డి జబ్బార్, రహీం తదితరులు పాల్గొన్నారు .

నెల్లూరులో..

ప్రజాశక్తి - గుడ్లూరు : ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని గుడ్లూరు సిపిఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ జీ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు గుడ్లూరు లోని విద్యుత్ కార్యాలయం దగ్గర సిపిఎం ఆధ్వర్యంలో గురువారం ధర్నా జరిగింది ధర్నా సందర్భంగా జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాగా పనిచేస్తున్న విద్యుత్తు మీటర్లను తొలగించి ఆదాని కంపెనీకి సంబంధించిన స్మార్ట్ మీటర్లు బిగించి ప్రజల గోల్డ్ కొట్టి అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని ఈ విధానానికి వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున పోరాడి ప్రతిఘటించాలని పిలిపించారు స్మార్ట్ మీటర్లు ఎక్కడ బిగించకుండా ప్రజలు అడ్డుకోవాలని తెలియజేశారు సిపిఎం కార్యదర్శులు కొట్టే వెంకయ్య గుత్తి మల్లికార్జున సిపిఎం సీనియర్ నాయకులు డ్రామా కష్ణయ్య డి బాలకోటయ్య ఏకశిరి వెంకయ్య ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు సుంకర విజయలక్ష్మి కోటేశ్వరమ్మ పోటూరు కోటమ్మ ఏకశిరి శీను తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరులో..

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు

భారతదేశ సాంస్కృతిక వారసత్వ సంపద చేనేత అని, ప్రతిఒక్కరూ చేనేత వస్త్రాలను విరివిగా ధరించి చేనేత కార్మికులను ప్రోత్సహించాలని జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా చేనేత జౌళిశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నగరంలోని గాంధీబొమ్మ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి జాయింట్ కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చేనేత కార్మికుల ర్యాలీని జేసీ జెండా ఊపి ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చేనేత, వస్త్ర పరిశ్రమలకు ఎంతో కృషి చేశారన్నారు. చేనేత జౌళిశాఖ అసిస్టెంట్ డ్కెరెక్టర్ శ్రీనివాసరెడ్డి, రిట్కెర్డ్ డిప్యూటీ కలెక్టర్ సుధాకర్, చేనేత కార్మిక సంఘాల నాయకులు బుధవారపు బాలాజీ, కడిమి వెంకటశేషయ్య, సజ్జా వెంకటసురేష్, పముజుల శంకరయ్య, సోమా గోపాల్, కోటేశ్వరరావు, సోమా అనూరాధ, పలువురు చేనేత సంఘాల నేతలు, కార్మికులు పాల్గొన్నారు

చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత

చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా రెవెన్యూ అధికారి హుస్సేన్‌సాహెబ్ అన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డిఆర్‌వో హుస్సేన్‌సాహెబ్ మాట్లాడుతూ చేనేత కార్మికుల అవిరళ కషి, త్యాగఫలితమే ఈనాటికి కూడా చేనేత రంగం సజీవంగా ఉందన్నారు. చేనేత అంటే ఒక స్ఫూర్తి, గౌరవం అని, ప్రజలందరూ పాశ్చాత్య వస్తువుల మోజులో పడి మన దేశ సంపదను మర్చిపోతున్నారన్నారు

మాట్లాడుతున్న జెసి కార్తీక్

కావలిలో అమృత్ పథకం ప్రాజెక్టుల స్థితిగతులేంటి?

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్‌లోని కావలి, గుడివాడ పట్టణంలో నీటి సరఫరాను అందించే ప్రాజెక్టుల స్థితిగతులు తెలియజేయాలని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో రూ.43 కోట్ల అంచనా వ్యయంతో, కృష్ణా జిల్లా గుడివాడ పట్టణంలో రూ.25.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టుల ఆలస్యానికి కారణాలు తెలియజేయాలన్నారు. ఒకవేళ ప్రాజెక్టు ఖర్చు, సమయం మించిపోతే దాని వివరాలు తెలియజేయాలని ఆరా తీశారు. ఈ మేరకు లోక్‌సభలో అమృత్ ప్రాజెక్టులపై ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి తోఖాన్ సాహు గురువారం సమాధానం ఇచ్చారు.

వయోజనులను గుర్తించాలి

నెల్లూరు కార్పొరేషన్ : నిరక్షరాస్యులైన వయోజనులను గుర్తించి, వారందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా దర్గామిట్టలోని జిల్లా పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్ లో జిల్లాస్థాయి శిక్షణ తరగతులను నిర్వహించారు. మున్సిపల్ లెవెల్ కమిటీ చైర్మన్ గా కమిషనర్ నందన్ శిక్షణ తరగతులలో పాల్గొని మాట్లాడారు.శిక్షణ తరగతులలో ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం నోడల్ అధికారి ఎం మస్తాన్ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అతిసార బాధితులు 'ఆరుగురు'

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని కోడూరు గురుకుల పాఠశాలలో అతిసార ప్రబలి పలువురు బలికలు అస్వస్థత కు గురైన ఘటన జిల్లా వ్యాప్తంగా కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. డయేరియా వ్యాధి గురించి ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ అటు మీడియాకు, ఇటు అధికారులకు ఇచ్చిన తప్పుడు సమాచారంపై స ర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గురుకులంలో ఈ నెల 4న డయేరియా ప్రబ లడంతో కొందరు బాలికలు స్వల్ప అస్వస్థతకు, మరి కొందరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. తీవ్ర అస్వస్థత కు గురైన వారిలో ఆరుగురు బాలికలను గురుకులం సి బ్బంది స్వ యంగా ఈ నెల 6న నెల్లూరు ప్రభుత్వ వై ద్యశాలకు తరలించగా, ఆరోగ్యం విషమించిన మరో బాలికను తల్లిదండ్రులు నగరంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అధికారులకు ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ కేవలం ఇద్దరు బాలికలు మాత్రమే అస్వస్థత కు గురయ్యారంటూ తప్పుడు సమా చారం ఇవ్వడంపై తల్లిదండ్రులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎనర్జీ ప్లాంటు ఏర్పాటుపై సమీక్ష

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటులో భాగంగా జిందాల్ కంపెనీ ప్రతినిధులు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ తో కార్పొరేషన్ కార్యాలయం కమిషనర్ చాంబర్ లో సమావేశమ య్యారు. దొంతాలి ప్రాంతం వద్ద 12 మెగావాట్ల తో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ నిర్మాణం కోసం 6 కోట్ల రూపాయలకు పెర్ఫార్మెన్స్ బ్యాంకు గ్యారెంటీని కమీషనర్ కు కంపెనీ ప్రతినిధులు అందజేశారు. నగరపాలక సంస్థ యస్.ఈ. రామ్మోహన్రావు, ఓ.ఎస్.డి. టెక్నికల్ యం.ఏ.యు.డి. ఖాజావలి, ఈ.ఈ.రహంతు జానీ పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మండలం జి మేకపాడు గ్రామంలో మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో ఆత్మ పథకం కింద భూసార పరిరక్షణ పై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. వ్యవసాయాధికారిణి గీతా ప్రకాష్ భూసార పరీక్షలు, పచ్చి రొట్ట పైర్ల సాగు వాటి ప్రాముఖ్యత ను గురించి వివరించారు. అనంతరం కంది పైరులో విత్తన శుద్ధి చేసుకునే పద్ధతులను చేసి చూపించారు. సాంకేతిక వ్యవసాయాధికారి జి. మధు, వి ఏ ఏ అవినాష్, గ్రామ సర్పంచ్ బ్రహ్మయ్య, గ్రామ నాయకులు సుబ్బా రెడ్డి రైతులు పాల్గొన్నారు.

'టిఆర్ఆర్' అధ్యాపకుల నిరసన

ప్రజాశక్తి-కందుకూరు : సమస్యల పరిష్కారం కోసం కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకి చెందిన అధ్యాపకులు గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అధ్యాపక సంఘ నాయకులు డాక్టర్ పి. రాజగోపాల్, డాక్టర్ ఎన్. తిరుపతి స్వామి, బి కమల బాబు, డాక్టర్ ఎన్వి. శ్రీహరి, డాక్టర్ ఏడుకొండల నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. బోధనేతర సిబ్బంది కూడా డి. రాంబాబు నాయకత్వంలో తమ మద్దతు తెలిపారు.

ఎంఎల్‌ఎ 'ఇంటూరి'కి సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణ టిడిపి కార్యాలయంలో గురువారం లింగసముద్రం మండలం చినపవని గ్రామంలో వెలిసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధూప దీప నైవేద్యముల కోసం నిధులు మంజూరు చేసిన సందర్భంగా అర్చకులు పి. రమణాచార్యులు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ని ఆలయ కమిటీ సభ్యులతో కలిసి కతజ్ఞతలు తెలిపి ఘనంగా శాలువాతో సత్కరించారు. సోంపల్లి మనోహర్, దామా కొండపనాయుడు, మాధవరపు మహేశ్వరం తదితరులు పాల్గొన్నారు.

బంగారు కుటుంబాల ఎంపిక వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో పి-4 కార్యక్రమం ద్వారా మార్గదర్శి, బంగారు కుటుంబాలను ఎంపిక చేసేందుకు చర్యలు వేగవంతం చేసినట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు. గురువారం అమరావతి సచివాలయం నుంచి స్వర్ణాంధ్ర పి-4పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ కు కలెక్టరేట్లోని శంకరన్ హాలు నుంచి కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, జిల్లాస్థాయిఅధికారులు హాజరయ్యారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా సీఎం పి-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఈ దిశగా పేదరికంలో ఉన్న బంగారు కుటుంబాలను, మార్గదర్శిలను ఆగస్టు 15లోగా ఎంపిక చేయాలని సిఎస్ సూచించారు. సుమారు 15 లక్షల బంగారు కుటుంబాలను ఎంపిక చేయడమే లక్ష్యంగా కలెక్టర్లు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం ఆదేశాల మేరకు జిల్లాలో బంగారు కుటుంబాలు, మార్గదర్శిలను ఎంపికను వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో 18870 బంగారు కుటుంబాలను, సుమారు 5వేల మంది మార్గదర్శిలను ఎంపిక చేసినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 30 వేల బంగారు కుటుంబాలను ఎంపిక చేయడమే లక్ష్యంగా అందరిని సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసేందుకు ప్రత్యేకంగా కషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ హుస్సేన్ సాహెబ్, సిపివో నరసింహారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, పరిశ్రమలశాఖ జిఎం మారుతిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జెసి

హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : మాలకొండలోశ్రీతీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి కి72151189 ఆదాయం వచ్చినట్లు ఉప కమిషనర్, కార్యనిర్వాహనాధికారి చంద్రశేఖర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ శుక్రవారం మాలకొండ పైన ఉన్న దేవస్థానం కళ్యాణ మం డపంలో హుండీలు లెక్కించినట్లు తెలిపారు. హుండీల ద్వారా 7215189 రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు.బంగారం 0.248 గ్రాములు, వెండి 0.885 గ్రాము లు వచ్చినట్లు తెలిపారు. పర్యవేక్షణ అధికారిగా. కె రేఖ శ్రీ అమర లింగేశ్వర స్వామి దేవస్థానం సహాయక కమిషనం, కార్య నిర్వహణ అధికారి మరియు ఆలయ సిబ్బంది ఉన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : అంకమ్మ తల్లి అమ్మవారి అనివేటి మండపం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అనివేటి మండప నిర్మాణానికి భక్తులు తమ వంతు విరాళాలను అందజేస్తున్నారు. బుధవారం కందుకూరు పట్టణంలోని చిన్నారి హాస్పిటల్ డాక్టర్లు మహేష్ రెడ్డి, డాక్టర్ ఇంద్రాణి దంపతుల కుమారులు గోళ్ళమూడి వెంకట పణి అభిరామిరెడ్డి, గొల్లమూడి వెంకట ధీరజ్ రామ్ రెడ్డి ల పేరుమీద రూ 25000లు అమ్మవారికి కానుకగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావుకు అందజేశారు.

'ప్రకాశం'లో తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : విద్యారంభం అనేది ప్రతి విద్యార్థి జీవితంలో ప్రత్యేక ఘట్టం. ఆ ఘట్టాన్ని మరింత పవిత్రంగా మలిచేందుకు ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో గురువారం ఫస్ట్ ఇయర్ విద్యార్థుల తరగతుల ప్రారంభ కార్యక్రమం ఘనంగా జరిగింది.విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులతో కళాశాల ప్రాంగణం ఉత్సాహభరిత వాతావరణాన్ని తలపించింది. పూజ కార్యక్రమంతో సాగి, నూతన విద్యార్థుల విద్యారంభానికి శుభకాంక్షల వేదికగా నిలిచింది.కరస్పాండెంట్ డాక్టర్ కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, విద్యార్థులు మా కళాశాలపై ఉంచిన విశ్వాసం మాకు బాధ్యతను గుర్తుచేస్తుంది. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కషి చేస్తే, మేము వారిని సాంకేతికంగా, కమ్యూనికేషన్ స్కిల్స్‌తో, ప్రాక్టికల్ నాలెడ్జ్‌తో ఇండస్ట్రీకి తగిన నైపుణ్యాలతో తీర్చిదిద్దుతా మన్నారు. .ప్రిన్సిపాల్ డాక్టర్ చడలవాడ రవి కుమార్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థి కళాశాలలో అడుగుపెట్టిన మొదటి రోజే మార్గదర్శకంగా ఉండాలన్నారువైస్ ప్రిన్సిపాల్ వి. హరి బాబు మాట్లాడుతూ ఇంజినీరింగ్ అనేది పర్యటన కాదు, ప్రయాణం. ఈ ప్రయాణంలో ప్రతి అడుగు పటిష్ఠంగా ఉండాలన్నారు. ఫస్ట్ ఇయర్ హెచ్.ఓ.డి సూరియా షిహాబ్, ఏవో దాసరి కొండలరావు, సీనియర్ అధ్యాపకులు జి. సురేష్, కె. సింగయ్య, శర్మ, జి. ప్రసాద్, శైలేష్ కుమార్, షరీఫ్, ఆశా మాధవి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు హిమ బిందు, సులోచన, మహబూబ్ బాషా, శ్రీనివాసులు, రజాక్, మయిమూనిసా పాల్గొన్నారు.

తరగతులను ప్రారంభిస్తున్న దృశ్యం

ఆస్పత్రిలో ఎంఎల్‌ఎ 'ఇంటూరి' తనిఖీ

డయాలసిస్ సెంటర్ సిబ్బంది పనితీరుపై ఆగ్రహం

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని ఏరియా హాస్పిటల్ ను గురువారం ఉదయం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అవుట్ పేషెంట్ విభాగం, అత్యవసర విభాగం, జనరల్ వార్డులు, ప్రసూతి విభాగం తదితర ప్రాంతాలను పరిశీలించారు. అక్కడి రోగులతో స్వయంగా మాట్లాడి వారికి అందుతున్న చికిత్స గురించి వివరాలు తెలుసుకున్నారు. మందుల లభ్యత, ఆహార సరఫరా, పరిశుభ్రత అంశాలపై వారిని అడిగి తెలుసుకున్నారు.వైద్యుల హాజరు పట్టిక, పలు రికార్డులను పరిశీలించి సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన సేవలు అందేలా చూడాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. వైద్యులు ఎవరు రోగులకు బయట మెడికల్ షాపులకు మందులు రాస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. డయాలసిస్ సెంటర్ లో పేషెంట్లకు తగ్గట్టుగా సిబ్బంది లేకపోవడంపై మేనేజర్ పై ఎమ్మెల్యే ఇంటూరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ శకుంతల వైద్యాధికారులు, ఆస్పత్రి సిబ్బంది, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య పాల్గొన్నారు.

వైద్యులతో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ ఇంటూరి

లీగల్ సర్వీస్ క్లీనిక్ ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో ఎన్ ఎ ఎల్ ఎస్ ఎ వీర్ పరివార్ సహాయత యోజన, 2025 అనే కొత్త పథకాన్ని లీగల్ సర్వీస్ క్లినిక్ ను సీనియర్ సివిల్ జడ్జి , జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె. వాణి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా స్థానిక జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయం నందు ఎన్ ఎ ఎల్ ఎస్ ఎ వీర్ పరివార్ సహాయత యోజన, 2025' ద్వారా లీగల్ సర్వీస్ క్లినిక్ ప్రారంభించినట్లు తెలిపారు. , జిల్లా సైనిక సంక్షేమ అధికారి జి.హరికృష్ణ తదితరరులు పాల్గొన్నారు.

పలుచోట్ల తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని దూబగుంట 1 అంగన్వాడి సెంటర్‌లో "తల్లిపాల వారోత్సవాలు" ఐసిడిఎస్ సూపర్ వైజర్ లక్ష్మీ దేవమ్మ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించినారు. కార్యక్రమానికి వరల్డ్ విజన్ మేనేజర్ యేసయ్య ముఖ్యఅతిథిగా హాజరైయారు. సూపర్ వైజర్ లక్ష్మీదేవమ్మ మాట్లాడుతూ తల్లిపాల ప్రాధాన్యతపై తల్లులందరికీ వివరించారు. అంగన్వాడీ కార్యకర్తలు నల్లపు మాధవి, వై. స్వాతి, ఎం. బేబీ ఝాన్సీ, బి. సునీత, డి. అనూష ,వరల్డ్ విజన్ సిబ్బంది శ్రీదేవి ఉన్నారు.

నెల్లూరు : అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని వెంకటేశ్వరపురం సెక్టర్ పరిధిలోని వైకుంటపురం అంగన్వాడి సెంటర్ నందు గురువారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్ రత్నమ్మ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి ముర్రిపాలు ఇవ్వాలన్నారు.అంగన్వాడీ టీచర్లు లక్ష్మీ ప్రసన్న, భాగ్యమ్మ, రవణమ్మ,నన్నెమ్మ,మమత ఉన్నారు.

కూటమి పాలనలో నయవంచన : వైసిపి

ప్రజాశక్తి- వలేటివారిపాలెం : సిఎం చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పేరిటి అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఏ ఒక్క పథకం కూడ పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని మండల వైసీపీ అధ్యక్షులు అనుమోల లక్ష్మీనరసింహం విమర్శించారు. మండలంలోని చుండిలో బాబు గ్యారెంటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా వైసీపీ నాయకులు మండల అధ్యక్షులు అనుమోల లక్ష్మీనరసింహం విమర్శంచారు. వైసీపీ నాయకులు ఇం టింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను చూపిస్తూ బాబు మోసాన్ని వివరించారు. వైసిపి నాయకులు గుత్తా గోపి పొట్టేళ్ల క్రిష్ణయ్య, ఇరపని సతీష్, ఇరసని అంజయ్య, కామినేని నరసింహం, చప్పిడి రాధాక ష, పి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో కొంతమంది దాతల సహకారంతో కందుకూరులోని అభ్యుదయ ప్రభుత్వ పాఠశాలలోని భవిత స్కూల్ విద్యార్థులకు చాపలు, భోజనం ప్లేట్లు, పలకలు,విద్యా సామాగ్రి, కూలింగ్ వాటర్ క్యాన్ ను అందజేయడం జరిగింది. కొండముడుసుపాలెం ప్రభుత్వ పాఠశాలకు ఒక కూలింగ్ వాటర్ క్యాన్ ను అందజేశారు. బొమ్మిశెట్టి శ్రీనివాసులు మాట్లాడారు. ఆ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు,సభ్యులు పబ్బిశెట్టి పవన్ కుమార్ ఉన్నారు.

రక్తదానం మిన్న

ప్రజాశక్తి-కందుకూరు : ఒంగోలులోని కిమ్స్ ఆస్పత్రిలో ఒక పేషెంట్ కి హార్ట్ సర్జరీ నిమిత్తం అరుదు గ్రూపు అయిన ఎబి రక్తం అవసరం అయ్యి ఆ రక్తం దొరక్క గత కొన్ని రోజుల నుంచి సర్జరీ వాయిదా పడుతూ వస్తుంది. ఈ విషయం గురించి తెలుసుకున్న బ్లడ్ డొనార్స్ వాట్సాప్ గ్రూపు సభ్యుడు కందుకూరు పట్టణం ప్రశాంతి కాలనీకి చెందిన నత్తా భాను ప్రకాష్ వెంటనే స్పందించి కందుకూరు నుంచి ఒంగోలు వెళ్లి గురువారం రక్తదానం చేసారు.అత్యవసర సమయంలో ఆదుకుని అరుదైన గ్రూపు రక్తదానం చేసిన భాను ప్రకాష్ కి పేషెంట్ తరపు బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ చేనేత దినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరులోని మహాత్మా గాంధీకి పూలమాల వేసి 11వ జాతీయ చేనేత దినోత్సవాన్ని చేనేత కార్మికులు జరుపుకున్నారు. సిపిఐ కార్యాలయం దగ్గర చేనేత జెండాను ఆవిష్కరించారు. ముందుగా ఏపి చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పములూరు హరి జిల్లా చేనేత కార్మికులందరికీ 11వ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, కెవి చేనేత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేషయ్య, చేనేత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సజ్జ వెంకట సురేష్, చేనేత కార్మిక సంఘం కార్యవర్గ సభ్యులు పములూరు చంద్రశేఖర రావు, చేనేత కార్మిక సంఘం సహాయ కోశాధికారి బైన రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : చేనేత కార్మికులకు అండగా ఉంటానని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. గురువారం పాటూరులో నిర్వహించిన జాతీయ చేనేత కార్మికుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో చేనేత కార్మికులకు తప్పకుండా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో పెన్నా డెల్టా చైర్మన్ గోపిరెడ్డి, టిడిపి అధ్యక్షులు కొల్లా సుధాకర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, టిడిపి నాయకులు తిరుమూరు అశోక్ రెడ్డి, ఎంపిపి, పార్వతి, మాజీ ఎంపిపి వెంకట రమణమ్మ, చేనేత నాయకులు, ఇనమడుగు పెంచలయ్య, గుత్తి కొండ వెంకయ్య, కె వి శేషయ్య, సుబ్బనారాయణవేదుకు సర్పంచ్, కడివేటి అమరావతి శ్రీనివాసులు పాటూరు మధు, పిచ్చుక మధుసూదన్ రావు, పిలారిశెట్టి మోహనరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించి, వారిని సామాజికంగా, ఆర్థికంగా చేయూతనివ్వడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు చేపూరు చలపయ్య అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పాత కాశీపాలెం శ్రీ భద్రావతి సమేత భావనా ఋషీశ్వర స్వామి దేవస్థానంలో గురువారం 11వ జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పొలిశెట్టి నరసయ్య, మిట్టపల్లి సురేంద్రబాబు, తుమ్మలచర్ల రాధా కృష్ణయ్య, మామిళ్ళ మల్లికార్జున, కాసా శ్రీనివాసులు, కాసా జనార్దన్, తాటిపర్తి వెంకటేశ్వర్లు, గండికోట సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్‌పై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సోలార్ విద్యుత్ యూనిట్ ఏర్పాటుతో విద్యుత్ ఉత్పత్తి, ఆర్థిక లాభం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు అన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సూర్య ఘర్ కేంద్ర ప్రభుత్వ పథకమైన సోలార్ విద్యుత్ ఉత్పత్తి విద్యుత్ బిల్లుల ఆదాపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయం డిఇ టి కె బాలచంద్ర, ఆత్మకూరు విద్యుత్ శాఖ డిఇ భానుచంద్, ఎడిఇ విన్సెంట్ నాయక్, పట్టణ ఎఇ జమీల బేగం, కార్యాలయ సిబ్బంది, సెలెక్ట్ ఎనర్జీ ప్రొటెక్షన్ నిర్వాహకులు గ్రీన్ ఎనర్జీ సోలార్ సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ పి.మధు, వారి సిబ్బంది చైతన్య, రమేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆహార పదార్థాలపై తనిఖీలు చేపట్టాలి

ప్రజాశక్తి-కావలి : జిల్లా, రెవెన్యూ డివిజన్ స్థాయిలో రోజూ ఆహార పదార్థాల నాణ్యత, కల్తీ, నాణ్యత కొరవడి పేదల ఆరోగ్యం దెబ్బతిని విధంగా తయారవుతున్నాయి. కావున ఆహార పదార్థాల పై తగిన చర్యలు తీసుకోవాలని ఫుడ్ ఇన్‌స్పెక్టర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ కమిషనర్, డివిజన్ స్థాయి అధికారులను జిల్లా ఎసి ఎసిటి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఐ.సాయిప్రసాద్ కోరారు.

ఉచిత బస్సు పథకానికి పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి-కావలి : ఆగస్టు 15న ప్రారంభించే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి ఘనంగా స్వాగతం పలకాలని డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఆర్.రమేష్ పేర్కొన్నారు. కావలి డిపోను సందర్శించిన ఆయన డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్ సిబ్బందితో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందిని ఉద్దేశించి "మీకు స్త్రీ ట్రావెల్" స్కీంను విజయవంతం అయ్యేవిధంగా మనమందరం కృషి చేయాలని, ఈ పథకం విజయవంతం అవ్వాలంటే డ్రైవర్, కండక్టర్, మెకానిక్ పాత్ర ముఖ్యమని తెలియజేశారు. ఈ పథకం విజయవంతంకోసం డిపో మేనేజర్, సూపర్‌వైజర్లు కృషి చేయాలని డిప్యూటీ సిటిఎం ఆర్ రమేష్ సూచనలు చేశారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ డి.ఆదినారాయణ, అసిస్టెంట్ మేనేజర్ యం కల్యాన్‌రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) యస్‌కె భాజా మొహిద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రనాథ్ ఠాగూర్‌కు నివాళులు

ప్రజాశక్తి-మర్రిపాడు : జాతీయ గీతం సృష్టికర్త, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ చిరస్మరణీయుడని గ్రంథాలయాధికారి చినవెంపు నారాయణరావు పేర్కొన్నారు. స్థానిక గ్రంథాలయంలో గురువారం ఠాగూర్ 84వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన జీవిత విశేషాలను పాఠశాల విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో తపాలా శాఖ సబ్ పోస్ట్ మాస్టర్ ప్రణయ్, పాఠకులు మద్దిపాటి శ్రీనివాసులు, గంగినేని వెంకటేశ్వర్లు, గంగినేని రాములు, కన్నెమరకల రమణయ్య పాల్గొన్నారు.

సబ్ జైల్లో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కావలి : కావలి సబ్ జైలులో ... మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపునకు హాజరైన డాక్టర్ సి.హెచ్. రవికాంత్ ఖైదీలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ... కార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్ ... తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని తిక్కవరం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వారోత్సవాల్లో సూపర్‌వైజర్ నారాయణమ్మ పాల్గొని మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత, తల్లిపాల బిడ్డకు ఎంత అవసరమో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్ట్ అధికారిణి సిహెచ్ పద్మజాకుమారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసనలు చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : సమాజంలో తల్లిపాలు అమృతంతో సమానమని కావలి డివిజన్ లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు ... పేర్కొన్నారు. కావలి పట్టణంలోని ... అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ... ప్రారంభించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ సుభాషిణి, అంగన్‌వాడీ కార్యకర్త జి.శారద, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ... పాల్గొన్నారు.

విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఒక ప్రణాళిక ప్రకారం చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆత్మకూరు సిఐ గంగాధర్ పేర్కొన్నారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఆంధ్రా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం విద్యార్థులకు డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

ప్రజాశక్తి-బిట్రగుంట : ఎంపిడిఒ కార్యాలయంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిడిఒ పి.సుబ్రహ్మణ్యం, ఎంఇఒ జయమ్మ, కోడవల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ అధికారి డాక్టర్ ఎస్.రామకృష్ణ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కోడవల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నజీమునిసా, పిహెచ్‌ఎన్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ పరిధిలోని 14 22, 35 వార్డులలో ప్రస్తుత పరిస్థితులలో ప్రజలకు దోమల బెడద నియంత్రణకు కావలి పురపాలక సంఘ పారిశుద్ధ్య విభాగం ఫాగింగ్ చేశారు. 19, 28, 34వార్డుల్లో స్ప్రేయింగ్ నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ తెలిపారు. ఇకపై ప్రతిరోజూ ఫాగింగ్, స్ప్రేయింగ్ నిర్వహించబడునని తెలియజేశారు.

మత్స్యకార సొసైటీలో దోపిడీ..

- 36యేళ్లుగా ఒకే వ్యక్తికి అధ్యక్ష పదవి
- ఇప్పటివరకు ఎన్నికలు జరుపని అధికారులు
- సొసైటీ రికార్డులు లేవంటున్న మత్స్యకార సిబ్బంది

ప్రజాశక్తి-కొండాపురం

మండలంలోని సాయిపేట మత్స్యకార సొసైటీలో 36యేళ్లుగా దోపిడీ జరుగుతుంది. ఒకే వ్యక్తి అధ్యక్ష పదవిలో కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకు కనీసం ఎన్నికల జరపకుండా అధికారులు తీరు ఉంది. సొసైటీలో రికార్డులే లేవని అధికారులు అంటున్నారు.

1989లో ఇక్కడ మత్స్యకార సొసైటీ ఏర్పాటు చేశారు. సుమారు 600 ఎకరాలు విస్తీర్ణం గల చెరువు ఇక్కడ ఉంది. ఈ చెరువులో సొసైటీ ద్వారా చేపల పెంచుకొని వాటిని వేటాడి తద్వారా వచ్చే సొమ్ముతో ఇక్కడ నివాసం ఉంటున్న 100 కుటుంబాలకు సంబంధించిన ఎస్‌టి (యానాది) సామాజిక వర్గానికి చెందినవారు జీవనం సాగించే విధంగా అప్పట్లో ఏర్పాటు చేశారు. ఈ సొసైటీకి జయంపు కనకయ్య అనే వ్యక్తిని అధ్యక్షుడిగా నియమించారు. కొంతకాలం సజావుగా సాగినప్పటికీ తర్వాత కాలంలో సొసైటీ సభ్యులు ప్రమేయం లేకుండానే అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి ప్రయివేటు వ్యక్తులకు సాయిపేట చెరువు రూ.లక్షలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నాడని, అక్కడ నివాసం ఉంటున్న వాళ్ల కుటుంబాల సభ్యులకు రూ.2వేలు, రూ.3వేలు రెండు సంవత్సరాలకు నగదును ఇచ్చి చెరువులోని చేపలను పట్టి వారి వద్ద నుండి కేజీకి కేవలం రూ.10లకే కొనుగోలు చేసి ప్రయివేటు వ్యక్తులు రూ.కోట్లు సొమ్ము చేసుకుంటున్నారని సంఘం సభ్యులు అంటున్నారు. బయట మార్కెట్లో రూ.100 నుండి రూ.150 కేజీ అమ్ముతున్నప్పటికీ ఈ విధంగా తమను దగా చేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మత్స్యకార సొసైటీలో సాయిపేట చెరువులో చేపలు పెంచేందుకు సొసైటీకి సంవత్సరానికి రూ.22,680 చెల్లించాల్సి ఉండగా.. రూ.1,40,000 చెల్లించాలని సొసైటీ సభ్యులకు చెప్పి ఆ మేరకు వసూలు చేస్తున్నాడని సంఘ సభ్యులు వాపోయారు. సొసైటీ నుండి టివిఎస్ 50 మోటార్ సైకిళ వస్తాయని, తమ వద్ద నుండి ఒక్కొక్కరి వద్ద రూ.16వేలు 5సంవత్సరాల క్రితం తీసుకున్నాడని అవేకాకుండా వలలు చేపలు పట్టేందుకు లైసెన్సులు ఇస్తారని మరో రూ.9వేలు వసూలు చేసినట్లు తెలిపారు. అడిగితే తమను సొసైటీ నుండి తొలగిస్తామని బెదిరిస్తున్నారని ఆ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 18యేళ్ల నిండిన యువకులను సంఘంలో సొసైటీ సభ్యులుగా చేర్చుకోవాలంటే వారికి మత్స్యకార శాఖ అధికారులు ఐదు రకాల పరీక్షలు నిర్వహించి ఆ తర్వాత సభ్యులుగా చేర్చుకునే అధికారం ఆ శాఖకు సంబంధించిన ఏడీకి ఉన్నప్పటికీ, సభ్యులుగా చేరుస్తానని వారి వద్ద నుండి ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున తీసుకొని తమను సభ్యులుగా చేర్చలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పేర్లను ఎక్కించండి అని సొసైటీ అధ్యక్షుని అడిగితే తాను ఇచ్చిన దరఖాస్తులను తమ ఎదుట చింపేసి మీకు దిక్కున చోట చెప్పుకోమని బెదిరిస్తున్నారని వారు వాపోతున్నారు. అయినా ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి పోలీసులతో కొట్టించాడని వాపోతున్నారు. ఇలా ఉంటే జూన్ 30వ తేదీకి చేపలు పట్టే గడువు ముగిసినప్పటికీ మంగళవారం కొందరు బయట వ్యక్తులను తీసుకొచ్చి చెరువులో చేపలు పట్టించారు. అది గమనించిన స్థానికులు కూడా కొందరు చేపల వేటకు వెళ్లి చేపలు పట్టారు. వారిని సొసైటీ అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న కనకయ్య పోలీసులను పిలిపించి బెదిరించే ప్రయత్నాలు చేయడంతో వారు మీడియాను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో మీడియా సిబ్బంది మత్స్యకార శాఖ జేడీకి సమాచారం ఇవ్వగా స్పందించిన ఆమె ఎడిఎఫ్‌డిఒలను వెళ్లి విచారణ జరిపించమని పంపడంతో గ్రామానికి వచ్చిన వారు చేపలు పడుతున్న ప్రాంతంలో సభ్యులను విచారించే క్రమంలో సభ్యులైన పోలయ్య మాల్యాద్రి ఎర్రయ్య అనే వ్యక్తులు ప్రయివేటు వ్యక్తులకు సొసైటీ అధ్యక్షుడు అమ్మేశాడని అధికారులకు తెలిపారు. అక్కడే ఉన్న సొసైటీ అధ్యక్షుడు కనకయ్య తాను చెరువు ఎవరికీ అమ్మలేదని అధికారులు ఎదుటే సొసైటీ సభ్యులను బెదిరించడంతో ఏం జరుగుతుందోనని కొందరు ప్రయివేటు వ్యక్తులకు కొందరు అమ్మలేదని మరి కొంతమంది అమ్మారని తెలిపారు. అయితే అప్పటికే 15టన్నులకు పైగా చేపలను పట్టి ఉండడంతో గడువు అయిపోయిన తర్వాత అసలు చేపలు ఎలా పడతారని మీడియా సిబ్బందిని నిలదీయగా గడువు అయిపోయిన మాట వాస్తవమేనని చేపలు పట్టకూడదని డిఎఫ్‌ఒ ఎడి వివరణ ఇచ్చారు. 36యేళ్లుగా ఈ సొసైటీకి సంబంధించిన ఎటువంటి రికార్డులు మత్స్యశాఖ అధికారులు దగ్గర లేవని చెప్పడంతోనే వారి డొల్లతనం బయటపడుతుంది. ఇకనైనా జిల్లా ఉన్నతస్థాయి అధికారులు గ్రామంలో విచారణ జరిపించి నిర్ణయాలు వెలుగు చేయాల్సి అవసరం ఎంతైనా ఉంది. అంతేకాకుండా జరిగిన విషయాన్ని ప్రశ్నించిన కొందరు అధికారులు మీడియా సిబ్బందిపై కనకయ్య కేసులు పెడతానని బెదిరించడం కాకుండా ప్రయివేట్ వ్యక్తుల ద్వారా దాడి చేసేందుకు ప్రయత్నాలు కూడా చేశారు. ఎక్కడ నిజాలు బయటికి తిడతారే మోనని మీడియాను బెదిరించిన ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అధికారులు ఎదుటే కమిటీ సభ్యులను బెదిరిస్తున్న అధ్యక్షుడు కనకయ్య

బత్తల ఎరుకలయ్య వర్ధంతి

ప్రజాశక్తి-మర్రిపాడు

సిపిఎం నేత బత్తల ఎరుకులయ్య ఆరవ వర్ధంతి సందర్భంగా మర్రిపాడు మండలం ఇసుకపల్లిలో ఆ అమరవీరుని స్థూపం వద్ద నివాళులర్పించారు. ఎరుకులయ్య నివాళులర్పిస్తూ వారి వర్ధంతి సభలో సిపిఎం మాజీ జిల్లా కమిటీ సభ్యులు బత్తల కృష్ణయ్య పాల్గొని మాట్లాడుతూ ఇసుకపల్లిలో పేదలకు 2వేల ఎకరాలు భూమిని ఇవ్వాలని వ్యవసాయ కార్మిక ఎర్రజెండాలను పాతించిన అమరవీరుడన్నారు. ఇసుకపల్లిలో 47 కాలనీ ఇళ్లను ఐదు సంవత్సరాలు పాటు అవిశ్రాంతంగా పోరాడి సాధించిన యోధుడన్నారు. ఇసుకపల్లి గ్రామంలోనే కాకుండా మండలంలోని అన్ని గ్రామాలకు తిరిగి పేద ప్రజల, కష్టజీవుల సమస్యలపై అవిశ్రాంతంగా పోరాడిన యోధులు అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులుగా పనిచేశారన్నారు. అక్షరాస్యత ఉద్యమంలోనూ, సారా వ్యతిరేక ఉద్యమంలోనూ, జిల్లా సమగ్ర అభివృద్ధి పాదయాత్రలోనూ పాల్గొన్నారు. పేదలకు భూములు పంచాలని ఉద్యమంలోనూ కీలకంగా పనిచేసిన వ్యక్తి బత్తల ఎరుకులయ్య అని అన్నారు. ఆయన పోరాటాలను, ఉద్యమాలను ఆదర్శంగా ఆయన ఆశయాలను తీసుకొని కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసు కొనిపోవాలని పిలుపునిచ్చారు. వర్ధంతి కార్యక్రమంలో సిపిఎం ఇసుకపల్లి నాయకులు బత్తల చిన్న తిరుపాలు, పెద్ద తిరుపాలు, కామ్రేడ్ బత్తల ఎరుకులయ్య, సతీమణి బత్తల బాల గురవమ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు వారి కుమార్తె బి.భారతి, రాజబాబు, గిరి, నాగరాజు నాగేంద్ర, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

శ్మశానానికి స్థలం కేటాయించాలి

- టపా తోపు గిరిజన కాలనీ వాసులు వేడుకోలు

ప్రజాశక్తి-కొడవలూరు

కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం పంచాయతీలోని సర్వే నెంబర్ 88లో 12 సెంట్లు భూమి ఉందని దానిని గిరిజనుల శ్మశానానికి ఇవ్వాలని తహశీల్దార్ స్ఫూర్తిరెడ్డిని కలిసి వారి గోడు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వాళు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ఆ భూమిలో మా తాతలను పూడ్చి పెట్టుకుంటున్నామని ఈనాడు ఆ భూమిని తమకు చెందనీయకుండా వైసిపి నాయకులు అడ్డుకుంటున్నారని వారు కోపోయారు. కోవూరు ఎంఎల్‌ఎ ప్రశాంతిరెడ్డి స్పందించి తమకు ఆ భూమిని శ్మశానానికి ఇప్పించాలని గిరిజన కాలనీవాసులు కోరుతున్నారు.

రాష్ట్రంలో ఆటవిక పాలన : మేకపాటి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ఆటవిక రాజ్యం నడుస్తోంది. వైఎస్‌ఆర్ కడప జిల్లా పులివెందులలో టిడిపి గుండాలు వైసిపి ఎంఎల్‌ఎ రమేష్ యాదవ్, నాయకుడు వేల్పుల రాముపై నేతలపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆత్మకూరు మాజీ ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామ్యంలో ఓ శాసనమండలి సభ్యుడికి పోలీసుల నుండి కనీస రక్షణ లేకపోతే సామాన్యుడి పరిస్థితి ఏంటి ఎంఎల్‌సికి పోలీసులు కనీస భద్రత కూడా కల్పించలేరా.. జెడ్‌పిటిసి ఉప ఎన్నికల్లో అధికార పార్టీ భయాందోళనలకు గురిచేసి గెలవాలని చూస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో వ్యక్తి స్వాతంత్ర్యాన్ని, ఎన్నికల స్వేచ్ఛను పొగొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. పోలిసులు కేసు నమోదు చేసిన వారిని అరెస్ట్ చేసి విచారించి నిజానిజాలు తేల్చాలన్నారు.

ఆలయ అభివృద్ధికి చారిత్రాత్మక అడుగులు

ప్రజాశక్తి-బిట్రగుంట : కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి చారిత్రాత్మక అడుగులు వేస్తున్నట్లు కావలి ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. గురువారం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణంలో ఆగష్టు 10వ తేదీన చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శంకుస్థాపనల పనులను ఆయన పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల కోరికలను నెరవేర్చే బిల కూట క్షేత్రం చుట్టూ అవసరమైన మౌలిక సదుపాయాలు అందించేందుకు కోట్ల రూపాయల విలువైన పథకాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బోగోలు మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్, తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ నెల్లూరు పార్లమెంటు రాయి విజయ్ యాదవ్, మాజీ సోమశిల డైరెక్టర్, కావలి కాలువ డిసి చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీపై సమీక్ష

ప్రజాశక్తి-అనంతసాగరం : ఉపాధి హామీ పథకం సిబ్బంది ప్రతి గ్రామపంచాయతీలో జాబ్‌కార్డులు ఉన్న ప్రతిఒక్కరికీ వంద రోజులు పని కల్పించాలని ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ తెలిపారు. గురువారం ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బంది, సాంకేతిక సహాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలలో వేతనదారులకు పనులు కల్పించడానికి ముందుగానే అంచనాల రూపొందించుకొని మంజూరు చేయించుకోవాలని తెలియజేశారు. పని ప్రదేశంలో వసతుల కల్పన, కొలతల ప్రకారం పనిచేయించి పూర్తి వేతనం పొందే విధంగా వేతన దారులకు సహకరించాలని సిబ్బందిని కోరారు. హార్టికల్చర్ ఎస్టిమేషన్‌లు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో ఎపిఒ, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

దళిత మహిళపై దాడికి ఖండన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

చేజర్ల మండలంలోని మడపల్లి గ్రామం ఎస్‌సి కులానికి చెందిన దళిత మహిళ లింగంగుంట వసంతమ్మపై అదే గ్రామానికి చెందిన చెలమల సుబ్బారెడ్డి, నరసారెడ్డి ఈగా సుబ్బారెడ్డి, ఈగ నారాయణరెడ్డిలు నిన్న రాత్రి దళిత మహిళ వసంతమ్మపై విచక్షణారహితంగా దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన ఆమె ఆత్మకూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంది. గాయపడిన ఆమెను కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఎం జిల్లా నాయకులు పరామర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగళ పుల్లయ్య , కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యస్. రఘురామయ్య, ఆలూరు తిరుపాలు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమ రాజులు మాట్లాడుతూ వసంతమ్మ గత 15 సంవత్సరాలుగా సర్వే నెంబర్ 12 34లోని 2 యకరముల ఏటి పోరం బోకు భూమిని చదును చేసుకుని వరి, బెండ చిక్కుడు పంటలను వేసుకొని సాగు చేసుకుంటుందన్నారు. గత 20 రోజుల నుండి చలమల సుబ్బారెడ్డి ఆ పొలంపై కన్నేసి అధికార పార్టీ నాయకుల అండ చూసుకొని అధికారులతో కుమ్మక్కై ఆమెను భూమి నుండి ఖాళీ చేయించాలని ప్రయత్నం చేస్తున్నాడు. అందులోభాగంగానే గతరాత్రి చలమల సుబ్బారెడ్డి తన అనుచరులతో వెళ్లి ఆమె సాగు చేసుకుంటున్న పొలంలోని పంటను ధ్వంసం చేశారు. అడ్డుపడిన ఆమెను కర్రలతో కొట్టి తీవ్రంగా హింసించి కులం పేరుతో దూషించారు. మహిళనీ చూడకుండా ఆమెపై అసభ్యంగా ప్రవర్తించి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే వసంతమ్మపై దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం ఆత్మకూరు పట్టణ కార్యదర్శి కె.డేవిడ్ రాజు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలిని పరామర్శిస్తున్న నాయకులు

స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా ధర్నా

ప్రజాశక్తి-వెంకటాచలం

వెంకటాచలం విద్యుత్ కేంద్రం దగ్గర వెంకటాచలం మండలం సిపిఎం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో అదానీ స్మార్ట్ మీటర్లు వద్దు పాత మీటర్ల ముద్దు అనే నినాదంతో వినియోగదారులు సిపిఎం పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎఇకి అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం ఏరియా కమిటీ కన్వీనర్ తలారి దేవదానం, రైతు సంఘం నాయకులు ఓడూరు వెంకట కృష్ణయ్య, కౌలు రైతుసంఘం నాయకులు ఎస్కే సిరాజ్, తుమ్మతాటి వెంకయ్య, వినియోగదారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : అదానీ కంపెనీ వారి కొత్త స్మార్ట్ మీటర్ల ప్రజలు అనుమతించవద్దని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు తాళ్లూరి మాల్యాద్రి పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా బోగోలు మండలం సిపిఎం వారి ఆధ్వర్యంలో బోగోలు మండలం చెంచులక్ష్మి పురం గ్రామంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద గురువారం సిపిఎం నాయకులు ధర్నా, నిరసన కార్యక్రమాన్ని చేపట్టి విద్యుత్ శాఖ అధికారికి వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు తాళ్లూరి మాల్యాద్రి, బోగోలు మండల సిపిఎం సీనియర్ నాయకుడు తుమ్మల వెంకయ్య, కావలి ప్రాంతీయ కమిటీ సభ్యులు గడ్డం మాల్యాద్రి, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ మాట్లాడుతూ రైతులు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించారని, విద్యుత్ సిబ్బంది కొత్త మీటర్ బిగిస్తామని ఎవరైనా మీ ఇంటికి గాని వస్తే వ్యతిరేకించాలని తెలిపారు. కార్యక్రమంలో కడనూతల శాఖ కార్యదర్శి పోట్లూరి శ్రీనివాసులు, రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు దమ్ము భాస్కర్,మండల సిఐటియు ఉపాధ్యక్షుడు ఎస్.కె అన్వర్ భాషా, ఖనిజ సంఘం కార్యదర్శి ఎస్‌కె బాదుల్లా, విశ్వనాథరావుపేట శాఖ సభ్యులు ఎన్.రామయ్య, సిపిఎం సీనియర్ నాయకులు పాల్గొన్నారు.





రోడ్డుకిరువైపులా మట్టి తోలకం..

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ప్రజాశక్తి దినపత్రికలో వచ్చిన వార్తకు అధికారులు స్పందించి రోడ్డు కిరువైపులా మట్టిని తోలారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో విజిఆర్ సుబ్బారెడ్డి మిల్లుగాక వేసిన సిమెంట్ రోడ్డు రెండు వైపులా మట్టి వేయకుండా వదిలివేశారని, దీనివల్ల ఎదురుగా వేరే వాహనం వస్తున్నప్పుడు సైడ్ ఇవ్వాలంటే చాలా కష్టంగా ఉందని గ్రామస్తుల ఆవేదనను పలుమార్లు మీడియాలో ప్రజాశక్తి పత్రికలో వచ్చిన వార్తకు స్పందించి, కాంట్రాక్టర్ మట్టి తోలడంతో గ్రామస్తులు, 108, హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ఎంఎల్ఏను కలిసిన ఎంపిటిసి

ప్రజాశక్తి-విడవలూరు

విడవలూరు బిట్ - 1 ఎంపిటిసిగా ఏకగ్రీవంగా ఎన్నికైన చలంచర్ల కామేశ్వరి కోవూరు ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని నెల్లూరులోని ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. టిడిపి ఎంపిటిసి అభ్యర్థినిగా ఎంపిక చేసి ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమం చేసిన ఎంఎల్ఏ ప్రశాంతి రెడ్డికి చల్లంచర్ల కామేశ్వరి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంఎల్ఏ ప్రశాంతి రెడ్డి సహకారంతో విడవలూరు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈస్టర్ ఛానల్ డిసి చైర్మన్ పాశం శ్రీహరిరెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు ఏటూరు హరిరెడ్డి, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సత్యవోలు సత్యంరెడ్డి, కోవూరు మాజీ ఎఎంసి చైర్మన్ పూండ్ల అచ్యుత్‌రెడ్డి తదితరులున్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి

భగత్‌సింగ్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 27వ తేదీ నుండి సెప్టెంబర్ 2 వరకు కావలి పట్టణంలోని బ్రిడ్జీ సెంటర్లో నిర్వహించనున్న వినాయక చవితి వేడుకలకు సంబంధించిన పోస్టర్స్‌ను కావలి ఎంఎల్ఏ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ప్రశాంత వాతావరణంలో వేడుకలను నిర్వహించాలని ఎమ్మెల్యే కమిటీని కోరారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో దేవాలయాలు అభివృద్ధి చెందుతున్నాయని నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు అన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అలఘనాథ స్వామివారి మహా కుంభాభిషేకంలో వారు పాల్గొన్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు ఆలయ అర్చకులు, సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ఆలయ శిఖరానికి అభిషేకం చేసి అలఘనాథస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కల్యాణ మండపంలో జరిగిన శ్రీదేవి భూదేవి సమేత అలఘనాథ స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ దాదాపు 800 ఏళ్ల చరిత్ర ఉన్న అలఘనాథ స్వామిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. స్వామివారి పునఃప్రతిష్ట చేసి 12యేళ్లు అవుతున్న నేపథ్యంలో మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి దంపతులు, టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, కుడుముల సుధాకర్, ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'హిరోషిమా డే'

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో కళుగోలమ్మపేట, 8వ వార్డులోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో హిరోషిమా డేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ మనోహరరెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ జపాన్‌లోని హిరోషిమాపై అమెరికా అణు బాంబు దాడి అమానుషమని, లక్షలాదిమంది మరణించారని, యుద్ధాలు మానవ వినాశనానికి కారకాలని వివరించారు. అనంతరం కార్యక్రమంలో మనోహరరెడ్డి, తాతిరెడ్డి, మాలకొండారెడ్డి ప్రసంగించారు.



ప్రజాశక్తి-మర్రిపాడు : సమాజంలోని ప్రజలకు నేటికీ మూఢనమ్మకాలపై విపరీతమైన విశ్వాసం ఉందని, ఆ నమ్మకాన్ని వదిలి సైన్సుపై అవగాహన పెంచుకోవడం అవసరమని జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కంటి పోలయ్య అన్నారు. గురువారం ఆయన చిలకపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు హిరోషిమా డే సందర్భంగా వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారుతి కేశవ కుమార్, వై.ఏడుకొండలు, జి.రమణయ్య, పి.శివరామిరెడ్డి, జెవివి మండల ఉపాధ్యక్షులు కె.వేణుగోపాల్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

PASSPORT LOST

I, **MOGHUL PARVEEN SULTHANA BEGUM,** W/o **MOGHUL GOUSE BAIG,** Presently residing at F.No. 202,Sitara Enclave, Saraswathi Nagar,2 nd Line, Nellore-524003,SPSR Nellore District, Andhra Pradesh,India hereby declare that my Original Passport bearing No. **N7743561** Issued Date : 09-02-2016, at Hyderabad was lost by me while I was obtaining xerox at VRC Centre,Nellore on 04-08-2025.

If found, kindly return it to the above address or call 9030110103

IN THE COURT OF THE HONOURABLE SEVENTH ADDITIONAL DISTRICT JUDGE, GUDUR

I.A.No. 59 of 2025
O.S.No. 6 of 2020

PELLAKURU SAGAR,
alias SARAN SAGAR - Petitioner / Plaintiff

Vs

(1) GRIDDALURU ANIL KUMAR REDDY
(2) DEVIREDDY SUBHASHINI
alias **KATAMREDDY SUBHASHINI**
(died on 10-07-2024)
(3) DEVIREDDY DHEERAJ REDDY,
(4) KOMMETA DIVYA - Respondents / proposed Defendants 3 & 4

NOTICE

To
(3) DEVIREDDY DHEERAJ REDDY, S/o late **Bhaskar Reddy,** C/o Penaka Sudhakar Reddy, PANCHEDU village & post-524 306, (4) KOMMETA DIVYA, w/o Uma Maheswara Reddy, c/o Penaka Sudhakar Reddy, PANCHEDU village & post-524 306.

Whereas the Petitioners herein preferred the above I.A.No.59 of 2025 in O.S.No.6 of 2020 on the file of this Honorable Court, for impleadment of you as Defendant Nos.3 & 4, you are hereby called upon to appear before the Honorable Court on **01-09-2025** either in person or through counsel by **10-30 a.m** on the said day and answer the claim, failing which the matter will be decided exparte.

P. RAGHU RAMI REDDY
Advocate for the Petitioners

In the Court of the IIIrd Addl. District Judge : Nellore
O.S.No. 241 / 2015

Rachapudi Suneetha - Plaintiff

Vs

1. Iytha Kondala Rao
and 3 others - Defendants

Notice to 4th Defendant

Ganesh Gopi Krishna,
S/o **Ganesh,**
R/o D.No.25-2/1730/1, Ummareddygunta,
Nellore Corporation,
SPSR Nellore District.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారికోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే26-8-2025ది**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
ఆకుల వెంకటేశ్వర్లు, B.A., B.L.,
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.

డాక్యుమెంట్లు పోయినవి

మార్కాపురం హైమావతి @ హేమావతి, భర్త భక్తవత్సలం, డోర్ నెం.15, భీమన గార్డెన్ వీధి, ఆళ్వార్‌పేట, తైనాంపేట, చెన్నై-18, తమిళనాడు స్టేట్. **తేది: 1-8-2025** న నా **ఒరిజినల్ విక్రయ పత్రం నెం. 2191/1960** మరియు రిజిష్టరు **వీలునామా డాక్యుమెంటు నెం.12/BK-III/2016** ర్లు డోర్ నెం.3-1-685, లక్ష్మీపురం, నెల్లూరు సిటీ నా ఇంటి వద్ద నుండి జెరాక్స్ కొరకు ఆటోలో తీసుకొని పోవుచుండగా మార్గమధ్యలో జారిపడిపోయినవి. ఈ ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంట్లు ఎవ్వరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలిపి తగిన పారితోషికం పొందగలరు.

మార్కాపురం హైమావతి
@ హేమావతి, భర్త భక్తవత్సలం,
డోర్ నెం.15, భీమన గార్డెన్ వీధి, ఆళ్వార్‌పేట,
తైనాంపేట, చెన్నై-18, తమిళనాడు.
సెల్: **8072173942**

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 111 OF 2024 IN
O.S. No. 356 OF 2021

Makani Venkateswarlu ...D.H.R
VS
Koneti Nagaraju ....J.D.R

To
Koneti Nagaraju, S/o Subbaiah, Propietor of Al UPVC, Aluminum Fabricatiors, R/o D.No. 26/12/17-66, Beside Green House Side, Opp : New Sweash Apartment, Polermma Temple Street, Bakthavachala Nagar, Nellore Town , S.P.S.R Nellore Dt.

నోటీసు

పై నెంబరు లో D.H.R డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు మీ యొక్క E.P షెడ్యూలు దాఖలా ప్రాపర్టీని వేలం వేయమని కోరుచూ పిటిషను దాఖలు చేసియున్నందున ఇందు విషయమై మీకు ఆక్షేపనలున్న 2025 సం॥ సెప్టెంబర్ నెల 02 తేదిన 10.30 గంటలకు యీ కోర్టులో మీరు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై కోర్టు వారితో మనవి చేసుకొనవలసినది. లేని యెడల సదరు విషయమై మీ పరోక్షమున తీర్మానము చేయుదురని తెలియచేయడమైనది.

ఇట్లు
చిల్లకూరు రఘునాథరెడ్డి,
డిక్రీ హోల్డర్ తరపు న్యాయవాది.